'హ్యాకథాన్'లో 'మిట్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లె సమీపంలో గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్న విద్యార్థులు అల్ ఇండియా కౌన్సిల్ అఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2023లో ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. మహారాష్ట్రలోని ఖోలాపూర్‌లోని ఖోలాపూర్ ఇన్సిట్యూట్ అఫ్ టెక్నాలజీలో నిర్వహించిన స్మార్ట్ ఇండి యా హ్యాకథాన్ పోటీలలో చివరి సంవత్సరం సైబర్ సెక్యూరిటీ చదువుతున్న హర్ష, ఉమేష్ కుమార్, సివిల్ ఇంజినీరింగ్ చదువుతున్న మనోజ్ఞ, కార్తీక్‌వర్మ, మూడవ సంవత్సం చదువుతున్న దేవిమని, సిద్ధిఖ్‌లు సీనియర్ సాఫ్ట్‌వేర్ ఎడిషన్‌లో 'రోబస్ట్ హ్యూమన్ టార్గెట్ డిటెక్షన్ ప్రాజెక్ట్' తయారుచేసి ప్రశంస పత్రం, జ్ఞాపికను సాధించి ప్రశంసలు అందుకున్నారని అన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, విభాగాధి పతులు డాక్టర్ గంగాదేవి, దీపాంకర్‌రాయ్, అధ్యాపకులు అభినందించారు.

ఎమ్మెల్యేలకు అంగన్వాడీల నిరసన సెగ

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తూనే ఎమ్మెల్యేల ఇళ్లు, కార్యాలయాలను ముట్టడించారు. ఒంటికాలిపై, చెవులు మూసుకుని, చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

రాయచోటి : ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బైఠాయించిన అంగన్వాడీలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించి, సమ్మెను విర మించేలా చొరవచూపాలని కోరుతూ రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి రాయచోటి, లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టులలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు భారీ ర్యాలీగా వెళ్లి ధర్నా చేప ట్టారు. ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు విస్మరించడంపై విరు చుకుపడ్డారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టుల అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.భాగ్యలక్ష్మి, ఎస్.ఓబులమ్మ, జె.షుకుమారి వి.సిద్ధమ్మ, పి.బంగారుపాప మాట్లాడుతూ అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దిగిరాకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీల చేపట్టిన సమ్మె 16 రోజులకు చేరిందని, అయినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాల పెంపు, గ్రాట్యూటీ అమలు తదితర విషయాల్లో ప్రభుత్వం నోరు మెదపలేదని పేర్కొన్నారు. గతంలో జరిగిన చర్చల్లో మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తామని అంగీకరించారని, ఇప్పటి వరకు దీనికి సంబంధించిన జిఒ ఇవ్వలేదన్నారు. పరిష్కరించకుండా ఉద్యోగులతో కేంద్రాల. సమస్యలను సచి వాలయ చేత తాళాలు పగలగొట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ గ్రేడ్-2 సూపర్వైజర్ 560 పోస్టులు ఇచ్చామని మంత్రి ఉషశ్రీ చరణ్ అబద్ధాలు ఆడుతున్నారన్నారు. తమ సమ్మెకు లబ్దిదారుల నుంచి అపూర్వ మద్దతు లభిస్తుందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలను తెరవాలని ప్రభుత్వం నాలుగు శాఖలతో తలకిందులుగా తపస్సు చేసిందన్నారు. ఇప్పటి వరకు ఒక్క పిల్లాడికి కూడా సరైన తిండి పెట్టలేకపోతుందన్నారు. ప్రభుత్వం అద్దెలు ఇవ్వకపోయినా గర్భిణులు, బాలింతలకు పోషణ అందించామన్నారు. లబ్దిదారులకు ఇచ్చేఆహారం నాసిరకంగా ఉందని, నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని కోరారు. డిమాండ్లనూ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు ఎల్లవేళలా తోడుగా నిలుస్తామని అన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మంత్రి బొత్సా సత్యనారాయణతో ఈ రోజే ఫోన్లో మాట్లాడుతానని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో జీతాలు పెంచి పబ్బం గడుపుకునే మనస్తత్వం సిఎం జగన్ ది కాదన్నారు. ఎన్నికలు అయిన తరువాత మంచి చేయాలని చూసే గొప్ప మనస్తత్వమన్న నాయకుడన్నారు. కార్యక్రమం జి.భోగేశ్వరయ్య, ఎపిఎస్‌ఆర్‌టిసి నాయకులు తులసి రామ్, సురేష్ రైతు సంఘాల జిల్లా కార్యదర్శ రామచంద్ర, మధు, యూనియన్ నాయకులు విజయమ్మ, సిద్దమ్మ, సుకుమారి, ప్రభావతి, నాగమణి, అరుణ, మస్రూన్ బీ, సుమలత, వనజ, ప్రవీణ, సబీనా, రమీజా, ఇందిరమ్మ పాల్గొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బైఠాయించిన వందలాది మంది అంగన్వాడీలకు భోజన వసతిని కల్పించారు. **రైల్వేకోడూరు** : ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కార్యాలయం ఎదుట అంగన్వాడీలు బైఠాయించి నిరసన తెలిపారు. పలు డిమాండ్లపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, వారి సమస్యలను క్లుప్తంగా విని త్వరలోనే సిఎం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారమైయే దిశగా మార్గం చూపుతామని వారికి హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శ్రీనివాసులుకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ శివ సాయి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.చంద్రశేఖర్, అంగన్వాడీలు, ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **మదనపల్లి** : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా ఇంటి వద్ద అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఆయన లేకపోవడంతో ఇంటి గేటుకు వినతిపత్రాన్ని అంటించి నిరసన తెలిపారు. టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు, దొరస్వామి నాయుడు సంఘీభావం తెలిపారు. తంబల్లపల్లి సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా వెళ్లి తంబల్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఇంటి వద్దకు చేరుకుని అక్కడ ధర్నా చేశారు. అనంతరం ఆయనకు వినతిపత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు హరింద్రనాథ్ శర్మ, మధురవాణి, రాజేశ్వరి మాట్లాడుతూ 16 రోజులుగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గౌరీ, కరుణ, స్వారూపా, భూకైలేశ్వరి, అమ్మాజీ, విజయ, అఖిరున్నిసా, బాగ్యా, గీతా సుజాని, శ్రీవాణి, ఈశ్వరి మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనపల్లి : ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఇంటి వద్ద బైఠాయించిన అంగన్వాడీలు

రైల్వేకోడూరు : ఎమ్మెల్యే కొరముట్లకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

హామీలు అమలు చేయాల్సిందే

మోకాళ్లపై నిల్చుని మున్సిపల్ కార్మికుల నిరసన సమ్మెకు ప్రజా సంఘాల నాయకుల మద్దతు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండి పాదయాత్రలో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ బుధవారం రెండవ రోజు నిరసన ర్యాలీ చేపట్టారు. సమ్మెకు దండోరా జాతీయ నాయకులు ఎస్.రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.రామచంద్ర సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రలో, అసెంబ్లీ సాక్షిగా జగనన్న ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరారు. మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ (ఆప్కాస్) కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. నీటి సరఫరా, వీధి లైట్లు, యుజిడి కార్మికుల స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలన్నారు.ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్, హెల్త్ అలవెన్సు అమలు చేయాలని కోరారు. జిఒ 7 ప్రకారం క్లాప్ ఆటోల డ్రైవర్లకు నెలకు రూ.18,500లు జీతం ఇవ్వాలని, ఆప్కాస్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీ, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. పర్మినెంట్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి పాత పింఛన్ ఇవ్వాలని కోరారు. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ యూనిఫారం, చెప్పులు, సరెండర్ లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాశీల్దార్ కు వినతి పత్రం అందించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ యానియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.చెన్నయ్య, సి.రాంబాబు, అగ్గిరామయ్య, తిరుపాల్, మంగమ్మ, ఉమా, రమణమ్మ, వై.వెంకటరమణ, సురేష్, శ్రీకాంత్, అశోక్, శిద్దముల్లు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్** : మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా రెండవ రోజు పురపాలక కార్యాలయం ఎదుట సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఒంటికాలి పై నిలబడి దండం పెడుతూ నిరసన తెలిపారు.

రాజంపేట : ఒంటి కాలిపై నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

రాయచోటి : నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

పేరుకుపోయిన బకాయిలు చెల్లించండి : యుటిఎఫ్

ప్రజాశక్తి-రాయచోటి/టౌన్

మా కోర్కెలు కాదు, న్యాయంగా ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జాబిర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం సాయంత్రం రాయచోటిలో స్థానిక నేతాజీ సర్కిల్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేశారు. డిప్యూటీ తహశీల్దార్ రామాంజినేయులుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాబీర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యా యులకు రావాల్సిన ఆర్థిక బకాయిలుతక్షణమే చెల్లించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన సుమారు రూ.18 వేల కోట్లు బకాయిలు చెల్లించకుండా పెండింగ్లో ఉంచిందని పేర్కొన్నారు. ఆగస్టులో ఉద్యోగులతో జరిగిన జాయింట్ స్టాప్ కౌన్సిల్ సమావేశంలో సెప్టెంబర్ లోపు అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రులు, అధికారులు ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేరలేదని విమర్శించారు. బకాయిలు కోసం ఎప్పుడు ప్రాతినిధ్యం చేసినా తరువాత నెలలో ఇస్తామని చెప్పడం తప్ప ఆచరణలో ఏ విధమైన పురోగతి లేదని వారు పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను ఇలా వాయిదాల మీద వాయిదాలు వేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఎపిజిఎల్ సొమ్ముతోపాటు డిఎ, పిఆర్‌సి, ఆర్జిత సెలవుల బకాయిల చెల్లింపుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దావూద్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్రరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ శివా రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ప్రసాద్, రాయచోటి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హఫీజుల్లా, రాజా రమేష్, కోశాధికారి రఫీ, చిన్నమండెం మండల అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, సహాధ్యక్షులు కిఫాయతుల్లా, ట్రెజరర్ ఆదిల్, రెడ్డి ముని సుధాకర్, వీరబల్లి మండల అధ్యక్షులు నాగార్జున, మండల ప్రధాన కార్యదర్శి అమీనుల్లా, సుండుపల్లె మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శంకరయ్య,శశి కిరణ్ లక్కి రెడ్డి పల్లి అధ్యక్షులు రఖీబ్, గాలి వీడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రియాజ్, ఇమ్రాన్, నాయకులు చాన్ బాషా, శ్రీనివాసులు, రెడ్డి బసయ్య పాల్గొన్నారు. **మదనపల్లి** : యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పురంవెం కటరమణ, గౌరవాధ్యక్షులు సుధాకర్ నాయుడు, రూరల్ అధ్యక్షుడు గాలి రవీం ద్ర ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో యుటిఎఫ్ డివిజన్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, ఎగవేంటి సుధాకర్, ప్రధానకార్యదర్శి మల్లేశ్వరబాబు, డివిజన్ నాయ కులు, విజయ్‌కుమార్, శైలేష్, అంజాద్, గంగులప్ప, ఆదినారాయణ, సురేంద్ర, వెంకటయ్య, ఉత్తన్న పాల్గొ న్నారు. **రాజంపేట అర్బన్** : యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.హరిప్రసాద్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి బటన్ నొక్కి పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల కు సంబం ధించిన బకాయిల బటన్ కూడా నొక్కి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు వెంకట సుబ్బయ్య, రమణమూర్తి, రమణయ్య, రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు, సీనియర్ నాయకులు నాగేశ్వర గౌడ్, రాజంపేట, పెనగలూరు, పుల్లంపేట, నందలూరు, ఓబులవారి పల్లి మండలాల ఉపాధ్యాయులు నాగేంద్ర, వీరయ్య, శివ కుమార్, వెంకట రమణ, విశ్వనాథ్, నరసింహారావు, మాధవ మూర్తి, రమేష్, హరినాథ్, కృపా నందం, నాగూరు రవి, మంజుల వాణి, తులశమ్మ, రెడ్డెమ్మ, భాగ్యలక్ష్మి పాల్గొ న్నారు. **పీలేరు** : తహశీల్దారు కార్యాలయం ముందు పీలేరు డివిజన్ స్థాయి నాయకులు, సభ్యులు సంయుక్తంగా ధర్నా చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్.శివారెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులు విశ్వనాథ్‌రెడ్డి, కోశా ధికారి బి.చంద్రశేఖర్, జిల్లా పూర్వ గౌరవ అధ్యక్షులు జి.రాధాకృష్ణ, చిత్తూరు జిల్లా కార్యదర్శి ఈశ్వర్ మహేంద్ర, నాయకులు సుధాకర్, వేణుగోపాల్ చెంగారెడ్డి, మస్తాన్, కృష్ణమూర్తి, కామేశ్వర, రెడ్డెప్ప, పుల్లయ్య, ఆదినారాయణ, అహంతుల్లా, ఆనంధరెడ్డి, శ్రీధర్, రాజ, వెంకటరమణ, రుద్రయ్య, సుధాకర్, సుబ్రహ్మణ్యం, జయరామ్, గోపాల్ రెడ్డి, రఫీ, విజయకుమార్, హరినాథ్, రెడ్డప్ప పాల్గొన్నారు.

రాయచోటి : తహశీల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళుతున్న నాయకులు

మదనపల్లె : నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

డిఆర్‌ఒకు వినతిప్రతం అందిస్తున్న విఆర్‌ఎలు

విఆర్‌ఎల సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి- బి.కొత్తకోట

తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకులు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఒ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విఆర్‌ఎలకు వేతనాలు పెంచి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగన్నరేళ్ల పూర్తయినా సమస్యలను పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. తహశీల్దార్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామన్నారు. వేతనాలు రూ.26 వేలకు పెంచడం, పదోన్నతులు కల్పించడం, నామినీ విఆర్‌ఎలను రెగ్యులరైజ్ చేయాలన్నారు. డిఎ వర్తింప చేయడం, అర్హులైన విఆర్‌ఎలను అటెండర్, వాచ్‌మెన్లుగా పదోన్నతి కల్పించాలని, 65 సంవత్సరాలు పూర్తయిన విఆర్‌ఎల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి, ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

డిసిసి ఉపాధ్యక్షులుగా దర్బార్‌బాషా

ప్రజాశక్తి -రాయచోటి



డిసిసి ఉపాధ్యక్షులుగా రాయచోటి పట్ట ణానికి చెందిన సీనియర్ నాయకులు ఎస్.దర్బార్ బాషాను నియమిస్తూ బుధవారం పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభ్యర్థుల విజయంతో పాటు పార్టీ బలోపేతానికి విస్తృతమైన సేవలందించినందుకు తనకు ఈ పదవి ఇచ్చా రన్నారు. పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో పలు పదవులలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానన్నారు. పార్టీకి మరింత అవసరం అని గుర్తించిన పార్టీ అధిష్టానం జిల్లా ఉపాధ్యక్షులుగా నియ మించిదన్నారు. తన ఎన్నికకు సహకరించిన పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గౌతమ్, రాష్ట్ర మైనార్టీ విభాగం వైస్‌చైర్మన్ మహమ్మద్ రఫీ, డిసిసి అధ్యక్షులు షేక్ అల్లాబకష్, జిల్లా మైనార్టీ చైర్మన్ మన్సూర్ అలీఖాన్, జిల్లా సెక్రటరీ బషీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వైసిపిది నమ్మక ద్రోహం :'దొమ్మలపాటి'

ప్రజాశక్తి-మదనపల్లి

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పేర్కొన్నారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజలు విసిగి పోయారని, అధిక ధరలతో పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరు స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో అనేక హామీలను గుప్పించి నమ్మక ద్రోహం చేశారని విమర్శించారు. సిపిఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులు హామీనిచ్చి మరిచారని అన్నారు. మద్యపానం నిషేదిస్తామని చెప్పి మద్యం ఆదా యాన్ని బ్యాంకులకు తాకట్టు పెట్టారని పేర్కొన్నారు. అమరావతి రాజధానిగా ఒప్పుకొని ఇప్పుడు మూడు రాజధానులంటూ రాష్ట్రానికి నమ్మక ద్రోహం చేశార న్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలు టిడిపి ఆదరించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంద న్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, ఆర్‌జె. వెంక టేష్, బాబునాయుడు, పులి మహాలక్ష్మి, రాధ పాల్గొన్నారు.

ఎంపీ ల్యాడ్స్ బిల్లులు ఆన్‌లైన్ చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.10 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను పిఎఫ్‌ఎంఎస్‌లో వెంటనే ఆన్‌లైన్ చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని విసి హాలులో ఎంపీ ల్యాడ్స్ నిధులతో జిల్లాలో చేపట్టిన పనుల పురోగతిపై సిపిఒ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యుఎస్, ఇరిగేషన్, మున్సిపల్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఆయా శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన పనులు ఎన్ని, పూర్తి చేసినవి ఎన్ని, ఇంకనూ పూర్తి చేయాల్సినవి ఎన్ని, నాణ్య తగా పనులు పూర్తి చేస్తున్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా తదితర అంశాలలో సమీక్ష నిర్వహించి అధికారులను వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీ లాడ్స్ నిధులతో ప్రణాళిక ప్రకారం ప్రాధాన్యత పనులను చేపట్టడం జరిగింది. సదరు పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా అధికా రులపై ఉందన్నారు. పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులను పిఎఫ్‌ఎంఎస్ ఆన్లైన్లో వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. ఇప్పటివరకు ఎన్ని బిల్స్ అప్లోడ్ చేశారు, ఇకెన్ని చేయాలని అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. పూర్తయిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్లులు అప్లోడ్ చేయాలన్నారు. పనుల పూర్తిలో నాణ్యతలో ఎక్కడా రాజీపడరాదు. ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉన్నత స్థాయి దృష్టికి తీసుకురావాలన్నారు. లక్ష్యం మేరకు పనులను పూర్తి చేయడంలో చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో సిపిఒ కృష్ణానాయక్, ప్లానింగ్ శాఖ ఎడి వెంకట్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ ప్రసన్న కుమార్, పిఆర్ ఎస్ఇ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి, రాయచోటి, మదనపల్లి, బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్లు, ఆయా ఇంజినీరింగ్ శాఖల ఇఇలు, జెఇలు, తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె : నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

విద్యా శాఖలో విలీనం చేయాలి

- 8వ రోజు నిరసనలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ఎస్ఎస్ఎ ఉద్యోగుల వినతి పత్రం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని కోరుతూ బుధవారం సమ్మె ఎనిమిదవ రోజుకు చేరింది. రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నెల 20వ తేదీ నుండి చేపట్టిన నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరిందని అయినా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయడమే కాకుండా సమాన పనికి సమాన వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నాడు-నేడు నుంచి పిల్లలకు చదువులకు అవసరమయ్యే అమ్మబడి,జగనన్న విద్యా కానుక, మధ్యాహ్న భోజనం, యూడైస్ తదితర వాటిని ఎప్పటి కప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన సమయాలలో విధులను పూర్తి చేస్తున్నామన్నారు. రూ.10 లక్షల రిటర్మెంట్ బెనిఫిట్‌తో కూడిన గ్రాటివిటీ కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ కార్డు సదుపాయాన్ని కల్పించాలని, పదవీ విరమణ వయస్సు 62కు పెంచాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల బాధను ప్రతి పక్షంలో వున్నప్పుడు జగనన్న పాదయాత్ర లో ఇచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగుల హామీని అమలు చేయాలని వారు నినాదాలు ద్వార గుర్తు చేశారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

అధికారులకు సమస్యలను వివరిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

'కమిటీ దృష్టికి ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలు'

ప్రజాశక్తి-పీలేరు

ఎస్‌సి, ఎస్‌టి గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించి వారికి తగిన సౌకర్యాలు సమకూర్చాలని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో తహశీల్దార్ ధనుంజయ్ అధ్యక్షతన ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి కంభం సతీష్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్ర శేఖర్, సిఐ మోహన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన నాయకులు పాలకుంట శ్రీనివాసులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు నడిమి కండ్రిగసుధాకర్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు ధరణికుమార్, మహిళా నాయకులు రాజమ్మలు మాట్లాడుతూ దళితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పీలేరు మండలం, ముడుపులవేముల పంచాయతీ, విద్యానగర్‌కు చెందిన దళిత ప్రజలు సర్వే నంబర్ 404 లోని ప్రభుత్వ భూమిలోఎన్నో దశాబ్దాలుగా పసలమంద వేసి సంక్రాంతి పండుగ జరుపుకునే వారిని, ప్రస్తుతం ఆ స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేసి, దళిత ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్నాడన్నారు. పీలేరులో అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలని పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా అధికా రుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని, ఇప్పటికైనా అంబేద్కర్ భవనానికి స్థలం చూపించాలని కోరారు. ముడుపులవేముల పంచాయతీ, విద్యానగర్ ఎస్‌సి కాలనీకి శ్మశాన వాటిక లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవు తున్నారన్నారు. మండలానికి 15వ ఆర్థిక సంఘం నిధుల క్రింద ఎంత నిధులు మంజూరు అయ్యిందో వాటి వివరాలు సంబంధిత అధికారులు తెలపాలని కోరారు. మహిళలు మరుగుదొడ్ల సౌకర్యం లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని ఎంపిపి కంభం సతీష్ కుమార్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కుష్టు నివారణ మనందరి బాధ్యత

ప్రజాశక్తి-కలకడ

కుష్టువ్యాధి నివారణకు మనమందరం బాధ్యతగా తీసుకోవాలని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జవహర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం ఆరోగ్య సిబ్బం దికి కుష్టువ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జవహర్ బాబు మాట్లాడుతూ జనవరి 12 వరకు ప్రతి గ్రామంలో ఈ కుష్టువ్యాధిపై సర్వే జరుగు తుందని, ఆశా కార్యకర్తలు, మగ వాలంటరీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొని ప్రతి కుటుంబంలోని వ్యక్తులందరినీ పరీక్షించాలని సూచించారు. స్పర్శ లేని మచ్చలను గుర్తించి ప్రతిరోజు పిహెచ్‌సిలో నివేదికలు ఇవ్వాలని తెలిపారు. శరీరంలోని పాదము నుంచి తల వెంట్రుక వరకు శరీరంలోని ప్రతి ప్రాంతమును పరీక్షించి స్పర్శ లేని మచ్చలు, పొడలు ఉంటే గుర్తించి వైద్యాధికారి దగ్గరకు పంపాలన్నారు. కుష్టువ్యాధి లక్షణాలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతిరోజు 15 నుంచి 20 గ్రామాలు మాత్రమే సర్వేలు నిర్వహించాలని వైద్యాధికారి తెలిపారు. అనంతరం కుష్టు వ్యాధి నివారణ పై వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ సుబ్బరత్నమ్మ ,సూపర్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, రెడ్డమ్మ, ఆరోగ్య కార్యకర్తలు వాణి, స్టాఫ్‌నర్స్ జై.భారతమ్మ పాల్గొన్నారు.

విద్యార్థికి ట్యాబ్‌ను అందిస్తున్న ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోండి : ఎంపిపి

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి బైజుస్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు పట్ల జగనన్న ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకొని ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఉన్నతంగా తీర్చిదిద్దిందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన వసతులను ఏర్పాటు చేసి ప్రజలకు నమ్మకం కలిగేలా చేసిందని తెలిపారు. విద్యా వ్యవస్థను సమూలంగా మార్పు చేసి విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచిందన్నారు.ట్యాబ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి శివరాంగౌడ్, ప్రధానోపాధ్యాయురాలు గంగాదేవి, నాయకులు ధర్మారెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు చేరువ కావాలి

ప్రజాశక్తి-వీరబల్లి

పేదల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపిడిఒ మల్లీశ్వరిలు పేర్కొన్నారు. బుధవారం గడికోట పంచాయతీలోని సంఘంవాండ్లపల్లిలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను చేపట్టారన్నారు. ప్రజా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెడు తున్నాయన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వల్ల అర్హులకు ఆయా పథకాలు చేరువయ్యే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయం, వాలంటీర్ వ్యవస్థల వల్ల రాష్ట్రంలో ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుస్సేన్, ఎంపిడిఒ మల్లేశ్వరి, ఇఒపిఆర్‌డి రామచంద్రారెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వైద్యాధికారిగా డాక్టర్ సయ్యద్ బాధ్యతలు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ సయ్యద్ జియావుల్లా బాధ్యతలు చేపట్టారు.ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసుకోకుండా పిహెచ్‌సిలోనే మంచి వైద్యం అందుతుందన్నారు. పిహెచ్‌సిలో వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి

మెరుగైన వైద్యసేవలు అందించండి : జడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి-గాలివీడు

మండల కేంద్రమైన గాలివీడులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్ చిన్నపిల్లల ఆస్పత్రిని బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఆస్పత్రిలో ఉన్న వివిధ బ్లాక్‌లను ప్రముఖుల చేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. మండలం కేంద్రంలో చిన్నపిల్లల కోసం ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గడికో శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపిపి-1 మిట్టపల్లి యదభుషన్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆవుల నాగభూషణ్‌రెడ్డి, సర్పంచ్‌లు కేశవరెడ్డి, ఉమాపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి సోమునాయక్, నందలూరు ఎస్ఐ శంకర్‌నాయక్ ,ఎంపిటిసి చిన్నరెడ్డి, ఎంపిడిఒ శేఖర్‌నాయక్ , డాక్టర్ మహేష్‌నాయక్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి : 'నల్లారి'

పీలేరు: రాష్ట్రం అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతోనే టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌లు కలిసి నడుస్తున్నారని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బుధవారం పట్టణంలోని రైల్వే స్టేషన్, వినాయక నగర్, కామాటంపల్లి, జెకె కాలనీ, గాజుల వెంకటప్పవీధి తదితర ప్రాంతాల్లో టిడిపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గాల వారీగా, రంగాల వారీగా ప్రజల గొంతు నొక్కి వారికి అందుబాటులోని సంక్షేమ పథకాలు దూరంచేసి, పలురకాలుగా ఇబ్బందులు పెట్టిన జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు.

సంక్షేమ పాలన కోసం వైసిపిని ఆదరించండి : 'చింతల'

ప్రజాశక్తి-పీలేరు

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జివి. శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని బాపూజీ నగర్, చిట్టి రెడ్డిపల్లి, ఐసిరెడ్డి బంగ్లా ప్రాంతంలో వారు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. ప్రజలు మరోసారి ఆదరించి వైఎస్ఆర్‌సిపి గెలుపుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి యువ నాయకుడు జివి రాకేష్‌రెడ్డి, సర్పంచ్ జీనత్ షఫీ, వైస్ ఎంపిపి ఎన్‌వి.చలపతి, ఎంపిటిసి కంభం నరసింహారెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఇతర నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఎంపిడిఒ మురళీమోహన్ రెడ్డి, ఎంఇఒ లోకేశ్వర్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : ఎంపిపి

వీరబల్లి : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఇఒపిఆర్‌డి

ప్రజాశక్తి-వీరబల్లి

ఆడుదాంఆంధ్ర క్రీడలు ఆరోగ్యానికి వరంలాంటిదని ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఆటల పోటీలను ఎంపిడిఒ మల్లీశ్వరి, ఇఒపిఆర్‌డి రామ చంద్రారెడ్డి, ఎంపిటిసి నాగులయ్య, వైసిపి నాయకులు ధర్మారెడ్డిలు ప్రారంభించారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్, ఉప్పరపల్లి జడ్‌పిహైస్కూల్, వీరబల్లి హైస్కూల్, మైదానాలో సెటిల్ బ్యాడ్మింటన్, ఖోఖో క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు మానసిక వికాసానికి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ ఆటలు ఆడితే ఉల్లాసంగా ఉండి ఎన్నో జబ్బులను నయం చేస్తుందని తెలిపారు **బి.కొత్తకోట :** మండలంలోని గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎంపిడిఒ శంకరయ్య పరిశీలించారు.ఇందులో భాగంగా మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.లలిత కుమారి, పీడీ విజయకుమారి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉమామహేశ్వరి పంచాయితీ కార్యదర్శి ఎస్.మధు పాల్గొన్నారు.గర పంచాయతీ పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమీషనర్ పి.ఆర్.మనోహర్ హజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు, నాలుగో సచివాలయం కన్వీనర్ కంచి కల్యాణ్ కుమార్ రెడ్డి, సందీప్, టి.జనార్ధన్ సరోజ్ బాషా, చిట్టా గౌతంరెడ్డి, సమీర్ పిఇటి, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

నందలూరు : విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, సర్పంచ్ ప్రతినిధి మోదుగుల చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని పాటూరు, నాగిరెడ్డి పల్లి, నందలూరు, లేబాక, పొత్తపి, టంగుటూరు, నల్ల తిమ్మయ్యగారిపల్లి, సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు జయాపజయాలను సమానంగా తీసుకోవాలని అన్నారు. ఐక్యతతో ఏదైనా సాధించవచ్చని, సమిష్టి కృషితో విజయం సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, ఇఒఆర్‌డి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

నమ్మకద్రోహి ముఖ్యమంత్రి జగన్ : టిడిపి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మోసపూరిత మాటలతో ఐదుకోట్ల మంది ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకద్రోహం చేశారని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడు పేర్కొన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసత్యపు హామీలతో, ఒక్క ఛాన్స్‌పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారం చేపట్టిన వెంటనే వృద్ధులు, వితంతువులకు మూడు వేలు పెన్షన్‌ను అందిస్తామని చెప్పి విడతలవారిగా అందించిన మాట తప్పారని అన్నారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ కేలండర్‌ను ప్రకటిస్తామని హామీనిచ్చి దేశంలోనే నిరుద్యోగ రాష్ట్రంగా తయారు చేశారని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లను దారి మళ్లించారని అన్నారు. పేద ప్రజలకు అందుతున్న 120 సంక్షేమ పథకాలు రద్దు చేశారని తెలిపారు.14 లక్షల అసైండ్ భూములు కబ్జాకు గురైతే కాపాడలేక చిన్న సన్న కారు రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు. రాజధాని అమరావతే ఉండాలన్నా, పరిశ్రమలు రావాలన్నా, ఉపాధి, ఉద్యోగాలు కావాలన్నా మన పిల్లల భవిష్యత్తు బాగుపడాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో రైల్వే కోడూరు మండల పార్టీ అధ్యక్షులు కొమ్మశివ, ప్రముఖ న్యాయవాది కెజిపి రెడ్డయ్య, రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు రమేష్, తేనెపల్లి చిన్న, కస్తూరి శ్రీధర్, శ్రీరాములు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కస్తూరి విశ్వనాథనాయుడు

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-గాలివీడు

మండల కేంద్రంలోని గాలివీడు బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ కమిటీ చైర్మన్ కుందాల లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్మాయులను బిఎస్.పద్మావతి, వసుంధర, హేమలత, డేవిడ్ రాజ్‌లను హెచ్ఎం దుర్గేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పూల మాలవేసి,దుశ్శాలువా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు ఇక్కడ కష్టపడి విద్యా ర్థులకు క్రమశిక్షణతో విద్యను అందించారని కొనియాడారు. స్కూల్ కమిటీ చైర్మన్ కుందా లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నిర్మల కృషి ఎంతో అద్భుతమైనదని అన్నారు. ఇక్కడ నాన్ టీచింగ్ సిబ్బంది తక్కువుగా ఉన్నా విద్యార్థులను క్రమ శిక్షణతో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు బడికాయలపల్లిలో పల్లెబాట

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోనిబడికాయలపల్లి పంచాయతీలో గురువారం వలసగుట్టపల్లి నుంచి పల్లెబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లుఎంపిడిఒ శంకరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి హాజరవుతారన్నారు. వలసగుట్టపల్లి, బడికాయలపల్లి, గుట్టూరు, దిగువ బడిగద్దులపల్లి, ఎగువ బడిగద్దులపల్లి, యాదగిరిపల్లె చింతమాకులపల్లెలో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. మండలలోని అన్ని శాఖల అధికారులు, జడ్‌పిటిసి, మండలంలోని ప్రజా ప్రతినిధులు, గృహసారథులు, కన్వీనర్లు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

బోధనా విధానంలో మార్పు రావాలి : డిఇఒ

ప్రజాశక్తి-పెద్దమండెం

ఉపాధ్యాయులు బోధనలో మూస పద్ధతిని విడనాడి కొత్త టెక్నాలజీ వినియోగించి బోధించాలని డిఇఒ శ్రీరామ్ పురుషోత్తం పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, కలిచెర్ల తెలుగు ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఇఒ ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించారు. విద్యార్థులతో వివిధ ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మోడల్ లెసన్ తీసుకొని ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రతి పాఠశాలలోనూ విద్యార్థుల అభ్యసనా స్థాయిని పరిశీలించారు. ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యా విధానంలో చోటుచేసుకుంటున్న వినూత్న మార్పులక నుగుణంగా ప్రతి ఒక్కరు తమ బోధనలో మెళుకువలు నేర్చుకోవాలన్నారు. ఇదివరకే విద్యాశాఖ చే రూపొందించిన ప్లాన్ ఆఫ్ యాక్షన్ ను అమలు చేయాలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో అమలవుతున్న పంచతంత్ర కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి పాఠశాలలోనూ ఫార్మేటివ్, సమ్మేటివ్ అసెస్మెంట్ లో విద్యార్థులు సాధించిన మార్కులను పరిశీలించారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు మనోహర్, రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి పర్యటనలో బాస్ కమిటీ సభ్యులు

పేదల సమస్యలపై కలిసిరండి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

బడుగు, బలహీనర్గాలు, అగ్రకుల పేదల సమస్యలపై కలిసి రావాలని భారతీయ అంబేడ్కర్ సేన(బాస్) అన్నమయ్య జిల్లా బాస్ అధ్యక్షులు ముత్యాల మోహన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యాప్త పర్యటనలో భాగంగా బుధవారం లక్కిరెడ్డిపల్లి మండలంలో బాస్ నాయకులు పర్యటించారు. బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆదేశాల మేరకు అన్ని మండలాల బాస్ కమిటీలు ఏర్పాటు చేయుటకు సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బాస్ చేసిన ఉద్యమాలు, సాధించిన విజయాలు ప్రజలకు తెలిపి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ అగ్రకుల పేదల న్యాయమైన సమస్యలపై చట్టబద్ధమైన పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బాస్ రాష్ట్ర కార్యదర్శి కే.వి.రమణ, బాస్ జిల్లా అధ్యక్షులు ముత్యాల మోహన్, బాస్ జిల్లా కార్యదర్శి యస్.సింగన్న, బాస్ నాయకులు ధర్మ, కర్ణాటక యాదవ సంఘం నాయకులు వెంకటేష్, లాయర్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఆలయానికి ఉయ్యాల, వెండి గొడుగు వితరణ

చిన్నమండెం : దేవగుడిపల్లి గ్రామంలో కొండమూలలో ఉన్న శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారికి బొమ్మల వెంకటేష్ వెండి గొడుగును, బొమ్మల ఆంజనేయులు ఉయ్యాలను వితరణ అందించారు.గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమంలో మదనపల్లెకు చెందిన భక్తుల పాల్గొన్నారు

సుఖవ్యాధులకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-గాలివీడు

ప్రజలు సుఖ వ్యాధులకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని గాలివీడు వైద్యాధికారి డాక్టర్ రఫీక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు బుధశారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఆరవీడు పంచాయితీ గాండ్లపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యశి బిరంలో డాక్టర్ రఫీక్ పాల్గొని రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ అల్లా వలి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ గురించి వివరించారు. గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు, వైద్యసూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్, లింక్ వర్కర్స్ సిబ్బంది రమణరెడ్డి, జోనల్ సూపర్వైజర్, మహబూబ్‌బాషా, రామంజులు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ రఫీక్

పొగ మంచుతో కమ్ముకున్న జాతీయ రహదారి

రహదారులను కప్పేసిన పొగమంచు

- ఇబ్బందులు పడ్డ వాహనదారులు

ప్రజాశక్తి-పుల్లంపేట

చలి తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బుధవారం తెల్లవారుజామున మండలాన్ని పొగ మంచు కమ్మేసింది. ఉదయం నాలుగు గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు తెల్లటి పొగ మంచు కప్పేసింది. చలికి జనం గజగజ వణికి పోతున్నారు. పొగమంచుతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఉదయం తొమ్మిది గంటల వరకు తమ ప్రయాణాలను కొద్దిసేపు రద్దు చేసుకుని పొగ మంచు పోయిన తర్వాత ప్రయాణాలు సాగిస్తున్నారు. కడప-చెన్నై జాతీయరహదారి పొగ మంచుతో కనిపించ లేదు. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు లైట్లు వేసిన ప్రయోజనం లేకుండా పోతుంది. దీంతో కొందరు తమ వాహనాలను విశ్రాంతి ప్రదేశాల్లో నిలిపివేశారు. రహదారులు కనిపించగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో డ్రైవర్లు భయాందోళనలకు గురయ్యారు. ఉదయాన్నే పొలం పనుల కోసం వెళ్ళాలంటే చలి, పొగమంచుతో ఇబ్బందులు పడుతున్నారని కూలీలు పేర్కొన్నారు.

ఎంపిడిఒకు వినతిపత్రం అందిస్తున్న వాలంటీర్లు

వాలంటీర్లను ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి-చిన్నమండెం

వాలంటీర్లను స్వచ్ఛంద సేవకులుగా కాకుండా అవుట్‌సోర్సింగ్ లేదా కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలని కోరుతూ వాలంటీర్లు బుధవారం ఎంపిడిఒ దివ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లను స్వచ్ఛంద సేవ కాకుండా ఎపిసిఒఎస్‌లో ఉన్న అవుట్‌సోర్స్ లేదా కాంట్రాక్టు ఉద్యోగులు గుర్తించాలన్నారు. సచివాలయ సిబ్బంది మాదిరిగా తమను కూడా రెగ్యులర్ చేసి వేతనాలు పెంచాలని అన్నారు. వాలంటీర్లలో డిగ్రీలు, పీజీలు చేసిన వారున్నారని, రోజుకు కనీసం రూ.600 అందేలా చూడాలని, వాలంటీర్లు సచివాలయానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్నామని అన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని ఎంపిడిఒను కోరారు.

క్రైం కార్నర్

ఎర్రచందనం దుంగలు స్వాధీనం : కూలీ అరెస్టు

ప్రజాశక్తి-రామాపురం

మండల పరిధిలోని పాలకొండలో కోర్తిమడుగు బీట్‌లో కోర్తిపెంట వద్ద అక్రమంగా తరలించడానికి సిద్ధం చేసుకున్న తొమ్మిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఒక కూలిని అదుపులోకి తీసుకున్నట్లు వంగిమల్ల బీటు సెక్షన్ ఆఫీసర్ భరణికుమార్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు చేశామన్నారు. ఈ దాడులు తమిళనాడు రాష్ట్రం తిరువరణమలై చెందిన కూలి కృష్ణమూర్తిని అదుపులోకి అతని వద్ద నుంచి రూ.1.21 లక్షలు విలువ గల 260 కేజీల బరువు గల తొమ్మిది దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో బీట్ ఆఫీసర్లు మహబూబ్‌బాషా, బేస్ క్యాంప్ సిబ్బంది గురయ్య, ఖాదరవల్లి, శీను రెడ్డయ్య, రమణ, కేశవ పాల్గొన్నారు.

మూఢనమ్మకంతో మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-కలకడ

ఇంటి వాస్తు బాగోలేదని, భర్త చనిపోతాడనే భయంతో భార్య పురుగులు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని నవాబ్‌పేట పంచాయతీ చావడికాడపల్లెకు చెందిన సుధాకర్ భార్య వాణి(50) టమోటా చెట్లకు వాడే పురుగుల మందు తాగి మృతి చెందినట్లు తెలిపారు. తన భర్త సుధాకర్ అనారోగ్యానికి కారణం ఇంటి వాస్తు బాగా లేకపోవడమే కారణమనే మూఢ నమ్మకంతో ఇంటివాస్తు మార్పించాలని భర్త సుధాకర్‌ను కోరినట్లు తెలిపారు. ఇంటిని మార్పు చేయడానికి తగిన డబ్బులు లేదని, కొంత కాలం ఆగి మార్పు చేసుకుందామని భర్త చెప్పినా వినకుండా భర్త చనిపోతాడనే భయంతో, తనకు దిక్కెవరని టమోటా పొలం వద్ద ఉండే మోనోక్రోటొపాస్‌ను తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలు వాణి కనిపించకపోవడంతో ఊరి దగ్గరలో టమోటా పొలం వద్ద స్పృహ లేకుండా పడిపోయి గుర్తించి వెంటనే మహల్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకుని వెళ్ళగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని అన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నాటుసారా నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు..మండలంలోని కొండయ్యగారిపల్లి పంచాయతీ కొమ్మిరెడ్డిగారిపల్లి సమీపంలో అదే గ్రామానికి చెందిన గుర్రంకొండ వెంకటస్వామి(63) అనే వ్యక్తి నాటుసారాను తీసుకువచ్చి అమ్ముతున్నట్లు సమాచారం అందిందన్నారు. సమాచారం మేరకు బుధవారం నాటుసారా విక్రయ స్థావరంపై పోలీసులు దాడి చేసి గుర్రంకొండ వెంకటస్వామిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి పది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలో నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.**కలికిరి :** పట్టణంలో నాటుసారా అమ్ముతున్న వ్యక్తి అరెస్టు చేసినట్లు ఎస్ఐ రహీముల్లా తెలిపారు. కలికిరి క్రాస్ రోడ్ హేమాచారి కళ్యాణమండపం వెనుక అక్రమముగా నాటుసారా అమ్ముతున్న కలికిరి గ్రామం, టిబిరోడ్డులో నివాసమున్న పత్తిపాటి బ్రహ్మాచారిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి ఐదు లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, రిమాండుకు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మధుసూదనాచారి, హెడ్‌కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, ఎసి చైతన్య పాల్గొన్నారు.

స్కార్పియో, ద్విచక్ర వాహనం ఢీ

- ప్రొటెక్షన్ వాచర్ మృతి

రామాపురం : లక్కిరెడ్డిపల్లి జాతీయ రహదారిలోని రామపురం మండలం సుద్దమల్ల క్రాస్ రోడ్ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కార్పియో, స్కూటర్ ను ఢీకొని ప్రొటెక్షన్ వాచర్ గోపాల్(35) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథ మేరకు వివరాలు.. రామాపురం మండలం సుద్దమల్ల పంచాయతీ ఎగువ హరిజనవాడకు చెందిన గోపాల్ అటవీశాఖలో ప్రొటెక్షన్ వాచర్ గా పనిచేస్తున్నాడని తెలిపారు. రాయచోటి రేంజ్ కార్యాలయంలో నగర వనములో విధులు ముగించుకొని తిరిగి బైక్‌లో ఇంటికి వస్తూ ఉండగా మార్గమధ్యాలోకి సుద్ధమల్ల క్రాస్ రోడ్డు సమీ పానికి రాగానే ఎదురుగా లక్కిరెడ్డి పల్లి వైపు నుంచి రామాపురం వైపు వస్తున్న స్కార్పియో స్కూటర్‌ను ఢీకొట్టిందనని అన్నారు. ఈ సంఘటనలో ప్రొడక్షన్ వాచర్ గోపాల్ అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడికి భార్య కుమారుడు ఉన్నాడని తెలిపారు. ఈ ఘటనపై ఐసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.